ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 29.09.2026 సమయం:13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతదేశ తూర్పు ప్రాంతాన్ని ప్రపంచస్థాయి అల్యూమినియం మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దుతామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

2. తెలంగాణ అభివృద్ధికి ఎన్నారైలు వారధిగా నిలవాలని జర్మనీ పర్యటనలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

3. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల ఏర్పాటుకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.

4. దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

----------------------------

**కిషన్ రెడ్డి**

భారతదేశ తూర్పు ప్రాంతాన్ని అల్యూమినియం మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దనున్నట్లు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. కోల్‌కతాలో నిర్వహించిన ‘అల్యూమినియం రోడ్‌షో’లో ఆయన మాట్లాడుతూ.. ఒడిశా మైనింగ్ సామర్థ్యాన్ని, బెంగాల్ పారిశ్రామిక శక్తితో అనుసంధానించి బలమైన అల్యూమినియం వ్యాల్యూ చైన్ నిర్మిస్తామన్నారు. 'అల్యూమినియం విజన్ 2047' ద్వారా దేశ అల్యూమినియం ఉత్పత్తిని

ఆరు రెట్లు పెంచి, అంతర్జాతీయ మార్కెట్ వాటాను 10 శాతానికి చేర్చడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కేవలం ఉత్పత్తికే పరిమితం కాకుండా దేశీయంగానే విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసి 'ఆత్మనిర్భర భారత్' సాధిస్తామన్నారు. ఇదే సమయంలో దేశంలో బొగ్గు కొరత ఏమీ లేదని, ఉత్పత్తి మరియు సరఫరా వేగవంతంగా సాగుతున్నాయని మంత్రి స్పష్టం చేశారు.

డెస్క్

----------------------------

**పర్యటన**

జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ లో ఉన్న భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ నేతృత్వంలోని బృందం సమావేశమైంది. ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, టెక్నాలజీ రంగాల్లో తెలంగాణ సాధించిన పురోగతిని వివరిస్తూ.. యూరప్‌లోని పారిశ్రామికవేత్తలతో పాటు ప్రవాస తెలుగు ప్రజలు రాష్ట్రంలో ఉన్న పెట్టుబడి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మాతృభూమి అభివృద్ధికి, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రాష్ట్రానికి తీసుకురావడంలో ఎన్నారైలు వారధిగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

డెస్క్

----------------------------------

**శ్రీధర్ బాబు**

గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల ఏర్పాటుకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మాదాపూర్ రహేజా మైండ్‌స్పేస్‌లో ప్రముఖ బీ2బీ ప్లాట్‌ఫాం 'బిల్ట్రస్ట్' 450 కోట్ల రూపాయలతో 40 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన 'బిల్ట్రస్ట్ టెక్నాలజీ సెంటర్'ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు.

గతేడాది హైదరాబాద్‌లో 75కు పైగా జీసీసీలు ప్రారంభమయ్యాయని, ఈ ఏడాది ఆ సంఖ్యను 100కు చేర్చడమే లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ ఏఐ-ఫస్ట్ జీసీసీ ద్వారా కొత్తగా వెయ్యి మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయన్న మంత్రి, యువతకు శిక్షణ ఇచ్చేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, టాస్క్‌లతో కలిసి పనిచేయాలని బిల్ట్రస్ట్ యాజమాన్యాన్ని ఆహ్వానించారు.

**డెస్క్**

----------------------------

**పొన్నం**

దక్షిణ కాశీగా  పేరొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.  శ్రీ భీమేశ్వరాలయంలో ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, విజయ రమణారావు, వేముల వీరేశంతో కలిసి  ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ...

**బైట్ - పొన్నం ప్రభాకర్**

**పీటీసీ - సిరిసిల్ల**

----------------------------

**రేవంత్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా ఈరోజు జరుగుతున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ కీలక సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో పాటు పార్టీ అధిష్ఠానం పెద్దలతో ప్రత్యేకంగా సమావేశమై రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై సమగ్రంగా చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే, ఈ పర్యటనలో భాగంగా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు ప్రజా సమస్యలు, పెండింగ్ నిధులపై పలువురు కేంద్రమంత్రులను కలసి వినతిపత్రాలు సమర్పించే అవకాశముంది.

**డెస్క్**

-------------------------------

**బీజేపీ**

కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ, మతాలు, కులాల పేరుతో దేశాన్ని విభజించేందుకు ప్రయత్నిస్తోందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. ముఖ్యమంత్రి ఇటీవల తన ప్రసంగంలో హిందూ దేవతలను అవమానపరిచేవిధంగా మాట్లాడటం సరైంది కాదన్నారు. అన్ని కులాలను, మతాలను గౌరవించడమే హిందువుల ముఖ్య ఉద్దేశ్యమని, దానిని గుర్తించాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. సర్ విషయంలో కాంగ్రెస్ యాంటీ ఇండియా ఆలోచనతో ముందుకు వెళ్తోందని విమర్శించారు. ఆసుపత్రుల్లో ఇటీవల పసిపిల్లలు చనిపోతే స్పందించని కాంగ్రెస్ పార్టీ.. ఓటమికి మాత్రం ఈవీఎంలు, సర్ ల పేరిట కారణాలు వెతుక్కుంటోందని ఎద్దేవా చేశారు.

**ఎంఎస్ఎం**

----------------------------------

**Seva Sankalp Labour Codes Story – Telugu**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు కొత్త లేబర్ కోడ్‌లు భారత కార్మిక రంగానికి మహర్దశ తెచ్చిపెట్టనున్నాయి. వికసిత్ భారత్ 2047 దిశగా కేంద్రం చేపడుతోన్న సంస్కరణల్లో భాగంగా దేశ కార్మిక రంగానికి అనుకూలంగా, నేటి సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ఈ లేబర్ కోడ్ లను రూపొందించింది. నాలుగు లేబర్ కోడ్ ల గురించి మరింత సమాచారం తెలుసుకుందాం...

**వాయిస్ కాస్ట్....**

డెస్క్

-----------------------

**పరిష్కారం**

పరస్పర అంగీకారంతో సమస్యకు ముగింపు పలికే అవకాశం ఉందని, ఇందుకు మధ్యవర్తిత్వం ఎంతగానో ఉపయోగపడుతుందని ఖమ్మం జిల్లా న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ

ఛైర్మన్ ఎం.నాగరాజు అన్నారు. వివాదం కన్నా పరిష్కారం ముఖ్యమనే నినాదంతో చేపట్టిన మీడియేషన్ ఫర్ ద నేషన్ 3.0 స్పెషల్ డ్రైవ్ వివరాలను జిల్లా కోర్టు ప్రాంగణంలో విలేకరులకు వెల్లడించారు.

**Byte - జిల్లా న్యాయమూర్తి, ఎం.నాగరాజు**

**పీటీసీ - ఖమ్మం**

----------------------------------

**కలెక్టరేట్**

కరీంనగర్ లో కొత్తగా నిర్మించిన కలెక్టరేట్ కార్యాలయ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది, రేపు మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ భవనాన్ని ప్రారంభిస్తారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి సీఎం పర్యటన ఏర్పాట్లపై పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఆకాశవాణితో మాట్లాడుతూ...

**బైట్ - మేడిపల్లి సత్యం**

**పీటీసీ - కరీంనగర్**

----------------------------

**ఫైర్**

తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్ శాఖ ఆధ్వర్యంలో పరిశ్రమల కోసం సరళీకృత ఫైర్ ఎన్‌ఓసీలు, ప్రమాద ఆధారిత వర్గీకరణ, నూతన సాంకేతికతల స్వీకరణపై సికింద్రాబాద్‌లోని సెయింట్ మేరీస్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో వర్క్‌షాప్ నిర్వహించారు. డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్ మార్గదర్శకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వేత్తలు, ఫైర్ సేఫ్టీ కన్సల్టెంట్లు, ఇంజనీర్లు పాల్గొన్నారు. ప్రమాదాల తీవ్రత ఆధారంగా పరిశ్రమలను G1, G2, G3 కేటగిరీలుగా వర్గీకరించడం, ఎన్‌ఓసీల పునరుద్ధరణ ప్రక్రియను సరళతరం చేయడం, ఐఓటీ, థర్మల్ మానిటరింగ్ వంటి ఆధునిక సాంకేతికతలతో అగ్ని భద్రతను పటిష్టం చేయడంపై ప్రధానంగా చర్చించారు.

**డెస్క్**

---------------------------

**ప్రపంచ హృదయ దినోత్సవం**

ఈరోజు ప్రపంచ హృదయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి హృదయ సంబంధ వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడమే ఈ రోజు ముఖ్య ఉద్దేశం.

**జీఎస్**

---------------------------

**AI**

ఆసిఫాబాద్ జిల్లాలోని ఎంపిక చేసిన 68 పాఠశాల ఉపాధ్యాయులకు కృత్రిమ మేధా ఆధారిత అభ్యసన నమూనాలపై జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారి సచితానంద చారి ప్రారంభించారు.

**పీటీసీ - ఆసిఫాబాద్**

------------------------

**ఎంపిక**

ఆసిఫాబాద్ జిల్లాలోని మూడు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సబ్ హెల్త్ సెంటర్లకు జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల ధ్రువీకరణ లభించిందని జిల్లా వైద్యాధికారి నాగేంద్ర తెలిపారు.

**పీటీసీ - ఆసిఫాబాద్**

------------------------------

**MGM**

వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రి భద్రతా ఏర్పాట్లపై స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కమాండెంట్ కోటేశ్వరావు, ఇన్‌స్పెక్టర్ భీమా తదితరులు పరిశీలించారు.

**పీటీసీ - వరంగల్**

---------------------------

**కార్యదర్శి**

వస్త్రపరిశ్రమలోని  సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పరిశ్రమలు, వాణిజ్య, టెక్స్టైల్ శాఖ ప్రత్యేక కార్యదర్శి సబ్యసాచి ఘోష్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ తో కలిసి  వస్త్రోత్పత్తిదారులతో మాట్లాడారు.

**పీటీసీ - సిరిసిల్ల**

-----------------------------